వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలవ్యాప్తంగా దేవీశరన్నవరాత్రులు వైభవంగా జరిగాయి. శుక్రవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నాయకులు, ప్రజాప్రతినిధులు మండపాలను సందర్శించి పూజలు చేశారు. పలుచోట్ల ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు.

–ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం


గౌతంనగర్‌లో పూజలు ..




మహిషాసురమర్దినిగా సరస్వతీ దేవి..


మహిషాసురమర్దినిగా అన్నపూర్ణాదేవి


సాయిబాబా ఆలయంలో అమ్మవారు..


ఓల్డ్ రామంతాపూర్‌లో అమ్మవారికి అలంకరణ..


గాంధీపార్కులో..


గోకులేనగర్ మహంకాళి ఆలయంలో..


మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ..


సారథి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం..


దుర్గాభవానీ ఆలయంలో కుంకుమార్చన..


హెచ్‌బీకాలనీ మంగాపురం కాలనీలో పూజలు..


చండీహోమంలో పాల్గొన్న దంపతులు..

మాజీ సీఎంను కలిసిన కార్పొరేటర్


మాజీ సీఎం కేసీఆర్‌తో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మల్లాపూర్ వార్డు కార్యాలయంలో పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఆశీర్వచనాలు తీసు కున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ


దుస్తులు అందజేస్తున్న చైర్‌పర్సన్ పావనీజంగయ్య దంపతులు

ఘట్‌కేసర్: దసరా పండుగను పురస్కరించుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య దంపతులు సొంత ఖర్చులతో 155 మంది ఘట్‌కేసర్ పారిశుద్ధ్య కార్మికులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఘట్‌కేసర్‌ను వరుసగా రెండుసార్లు స్వచ్ఛ మున్సిపాలిటీగా అవార్డు వరించడంలో కార్మికులు కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో జంగయ్యయాదవ్, దేవేందర్‌ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, దేవేందర్‌ముదిరాజ్, ఫిరాజ్, ధర్మేందర్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని బాలాజీనగర్‌కు చెందిన దూడల శంకర్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య దంపతులు బాధిత నివాసానికి వెళ్లి పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

దసరా వేడుకలకు ఏర్పాట్లు పూర్తి


ఉప్పల్ వెలుగుట్టలోని జమ్మి మహా వృక్షం


ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో రావణ దహనానికి ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు, పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్, ఉప్పల్ పట్టణ పెద్దలు హాజరవుతారు.

వేదిక: ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్

- సాయంత్రం 6 గంటలకు జమ్మి పూజ, అనంతరం పాలపిట్ట దర్శనం
- ఏడు గంటలకు రావణదహనం ఉంటుంది.
- ఉప్పల్ వెలుగుట్టలో..
- అమ్మవారు రాజ రాజేశ్వరి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తుంది
- ఉదయం 5 గంటలకు 108 లీటర్ల ఆవుపాలతో (షోడష ద్రవ్యాలతో) మహా కుంభాభిషేకం
- సాయంత్రం 6 గంటలకు వెలుగుట్టలో జమ్మి మహా వృక్షానికి జమ్మి పూజ
- సాయంత్రం 6.30 గంటలకు పాలపిట్ట దర్శనం
- 7 గంటలకు అమ్మవారి ప్రత్యేక దర్శన, పల్లకీ సేవ
- 8 గంటలకు అమ్మవారికి ఊయల సేవ
- 9 గంటలకు మహా మంగళ హారతితో నవరాత్రి ఉత్సవాల ముగింపు

ఎమ్మెల్యే దసరా శుభాకాంక్షలు



మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శక్తి స్వరూపిఅయిన అమ్మవారి ఆశీస్సులతో పాటు విజయానికి ప్రతీకైన దసరా అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి కోరుకున్నానని పేర్కొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శుక్రవారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రతిభారాజ్ గౌడ్ శిష్య బృందంచే జానపద నృత్యాలు, అఖిలాండేశ్వరి, జనుత శబ్దం, ఓంకార రూపిణి, అంబాష్టకం తదితర ప్రదర్శనలు నిర్వహించారు. సాయి హంసిక, పునీత, లాస్యశ్రీ, స్మిత, సంయుక్త, సహస్ర, నిత్యశ్రీ, రితిక, ఆరాధ్య తదితరుల ప్రదర్శన ఆకట్టుకున్నది.

నేడు రావణమేళా



మల్కాజిగిరి: ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో కళాభారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న రావణమేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు కటికెల నరేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డైట్ కళాశాల మైదానంలో సుమారు 30 అడుగుల రావణ బొమ్మను ఏర్పాటు చేశామని దసరా రోజు సాయంత్రం రావణ దహనం చేపడుతామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యువకుడి అదృశ్యం


రమేశ్

మల్లాపూర్: యువకుడు అదృశ్యమైన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మల్లాపూర్‌కు చెందిన బెహర సింహాచలం కుమారుడు రమేశ్ (23) తన బంధువు వెంకటేశ్‌తో కలిసి కూకట్‌పల్లిలోని ఎర్రమంజిల్‌లో లాక్రూ కంపెనీలో ఫొటో గ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 1న రమేశ్ మల్లాపూర్‌లోని ఇంటికి వచ్చాడు. 3 న సర్టిఫికెట్లు తీసుకుని కంపెనీకి వెళ్తున్నానని తండ్రికి చెప్పి వెళ్లాడు. తండ్రి సింహాచలం తన కొడుకు రమేశ్‌కు ఫోన్ చేయగా ఎత్తులేదు. దీంతో బంధువు వెంకటేశ్‌ను అడిగాడు. రమేశ్ ఇంట్లో లేడని చెప్పడంతో ఆచూకీ కోసం వెతికినా లభించలేదు. దీంతో తండ్రి నాచారం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాప్రా: సాకేత్‌కాలనీలోని ఈడెన్ టవర్స్, రాఘవ టవర్స్, గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్స్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ అన్నారు. స్థానికుల విజ్ఞప్తితో మేరకు అపార్ట్‌మెంట్స్‌ను శుక్రవారం సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..డ్రైనేజీకి సంబంధించి రూ. 30 లక్షల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రోడ్లు, తాగునీటి సమస్యపై కూడా సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానికులు డీపీ సింగ్, పూర్ణానంద, చందర్‌రావు, కృష్ణ, ఉమామహేశ్వరరావు, హేమంత్‌కుమార్, మల్లికార్జున, లింగం తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న అపార్ట్‌మెంట్స్ వాసులు

కాలనీల అభివృద్ధికి కృషి


కమాన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్

బోడుప్పల్: కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 14వ డివిజన్‌లోని కమలానగర్‌కాలనీకి పోగుల వెంకట్‌రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన కమాన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

చార్జింగ్ పెట్టిన ఈవీ బైక్ నుంచి మంటలు



మల్కాజిగిరి: చార్జింగ్ పెట్టిన బైక్ నుంచి వెలువడిన మంటలు మరో 4 వాహనాలకు అంటుకొని పూర్తిగా దగ్ధమైన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హస్మత్పేట్ అంజయ్యనగర్లోని మనోవికాస నగర్ లో నివాసం ఉండే దిలీప్‌కుమార్ శుక్రవారం రాత్రి తన ఇంటి ముందు ఎలక్ట్రికల్ బైక్కు చార్జింగ్ పెట్టాడు. శనివారం తెల్లవారుజామున పార్కింగ్ స్థలం నుంచి మంటలు వస్తుండడంతో స్థానికులు గమనించి ఆర్పి వేశారు. అయితే ఈ ఘటనలో మూడు ఎలక్ట్రికల్ బైక్‌లు, పల్సర్ ద్విచక్రవాహనం, యాక్టివా, రెండు సైకిళ్లు కాలిపోయాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాగారం మున్సిపల్ ఆవరణలో వాహన పూజ


వాహన పూజ చేసిన చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: నాగారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం దుర్గాపూజతో పాటు వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయదశమి పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, 14వ వార్డు కౌన్సిలర్ బి.శ్రీనివాస్ గౌడ్, మేనేజర్ కే చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో..

పోచారం: పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో చైర్మన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వాహన పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది సేవలు మరువలేనివి


సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్

బోడుప్పల్: మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగుల సేవలు మరువలేనివని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ రామలింగంతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం 17వ డివిజన్ వార్డులో కార్మికులు నిర్వహించిన ఆయుధ పూజలో పాల్గొని వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నారాయణరెడ్డి, కమలాకర్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

మేడ్చల్‌రూరల్: స్కూటీని డీసీఎం ఢీకొట్టిన ఘటన ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బహదూర్‌పల్లికి చెందిన నీలగిరి జగన్నాథ సాహూ(40), మేడ్చల్‌లోని మెయిల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. రోజులాగే శుక్రవారం సాయంత్రం కంపెనీ నుంచి తన యాక్టీవాపై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వీఆర్‌ఎల్ ఆర్‌ఎంసీ కంపెనీ సమీపంలోకి రాగానే డీసీఎం వాహనం ఢీ కొట్టడంతో జగన్నాథ సాహూ రోడ్డుపై పడిపోగా డీసీఎం వెనక టైర్లు అతడి తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. హెల్మెట్ ధరించినప్పటికీ తల నుజ్జునుజ్జయ్యింది.

మరో ఘటనలో..

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. మేడ్చల్ పరిధి డబిల్‌పూర్ చౌరస్తా లోని 44వ జాతీయ రహదారి డివైడర్‌పై ఓ గుర్తుతెలియని వ్యక్తి పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మేడ్చల్ నుంచి తూప్రాన్ వెళ్లే వాహనం ఢీకొట్టి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం ఆధారాలు లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-III, HYDERABAD
I.A No. 123 OF 2024
IN
Consumer Complaint. Sr. No. 1673 OF 2024
Between:
Krishna Rao Sandineni ...Petitioner/Complainant
And
M/s. Yashoda Krishna Automobiles Private Limited & others ...Respondents/Opposite Parties
To,
1. M/s. Yashoda Krishna Automobiles Private Limited, Represented by its Director, Subrahmanyam Maganti 5-110, NH-5, Besides A.P Seeds Corporation, Prasadampadu, Vijayawada, Krishna Andhra Pradesh-521108 ...Respondent No.1
2. M/s. Yashoda Krishna Automobiles Private Limited, (2019-2020) D.No. 2-4-1, Uppal Main Road, Uppal, Hyderabad. ...Respondent No.2
Please take notice that above named Petitioner/ Complainant has filed the above consumer case against the Respondents/ Opposite Parties along with above said Interlocutory Application vide I. A No. 123 of 2024 for condonation of delay. The above I. Astands posted on 29.10.2024. Therefore, you the above Respondent No.1 & 2 are directed to appear in person or through your authorized representative/ advocate on 29.10.2024 at 10:30 AM, before the Hon'ble District Consumer Disputes Redressal Commission-III, Hyderabad. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.
// BY ORDER OF THE HON'BLE COMMISSION-III //
R.B.Rama Rao, Advocate
L.B.Nagar, Ph:8686838481

కిరాణా షాపులో చోరీ

కీసర: కిరాణా దుకాణంలో సామగ్రితో పాటు నగదు చోరీకి గురైన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి జరిగింది. సీఐ వెంకటయ్య తెలిపిన ప్రకారం.. కీసరలోని శివాజీనగర్‌లో గల అలీ కిరాణా షాపు షెట్టరును దుండగులు ఇనుప రాడ్లతో పగలగొట్టి లోనికి చొరబడ్డారు. ముందుగా సీసీ కెమెరాల వైర్లు తొలగించి, డీవీఆర్‌తో పాటు సుమారు రూ. 4 లక్షల విలువైన సిగరెట్ ప్యాకెట్లు, రూ. 5.23 లక్షలు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచారం వాహనం ప్రారంభం

ఘట్‌కేసర్: దసరా పండుగకు ఊరేళ్తున్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ ప్రచారం ఆటోను ఇన్‌స్పెక్టర్ పరశురాం, అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊరుకి వెళ్లే సమయంలో ఇంటి యజమానులు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో, ప్రయాణంలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర పాటించాల్సిన జాగ్రత్తలపై ఆడియో ద్వారా వివరించారు.









సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657